తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
30 జూన్ 2026
పేజీలు : 8
Follow :

## మంత్రి పొంగులేటిపై విమర్శలు మానుకోవాలి

○ విలేకరుల సమావేశంలో తాతా మధుకు బేబీ స్వర్ణకుమారి హెచ్చరిక..

○అభివృద్ధిపై చర్చకు మేమే సిద్ధం.. తేదీ వేదిక చెప్పండి..



**ఖమ్మం రూరల్, జూన్ 29:(జనం సాక్షి)**
రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుకు టీపీసీసీ సభ్యురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి హెచ్చరించారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా వ్యక్తిగత విమర్శలతో రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం సరికాదని ఆమె విమర్శించారు.
సోమవారం ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పొకబత్తిని అనిత క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజాసేవలో నిరంతరం ముందుండే నాయకుడైన మంత్రి పొంగులేటిపై అర్హత లేని వ్యక్తులు విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పదికి పది స్థానాలు దక్కేలా కృషి చేసిన ఘనత మంత్రి పొంగులేటికేనని పేర్కొన్నారు.రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, బోనస్, రైతు భరోసా వంటి పథకాలతో పాటు రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు.
మంత్రి పనితీరును చూసి ఓర్వలేక కొందరు వ్యక్తిగత ఆరోపణలకు దిగుతున్నారని, అభివృద్ధి అంశాలపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందన్నారు. "మంత్రి రావాల్సిన అవసరం లేదు.. మేమే వస్తాం.. ఎప్పుడు, ఎక్కడ చర్చ చేయాలో తేదీ నిర్ణయించండి" అంటూ తాతా మధుకు సవాల్ విసిరారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పి ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా అనేక మంది పేదలకు సహాయం అందుతోందని అన్నారు.ప్రజల ఆదరణ పొందుతున్న నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. మర్యాదపూర్వక రాజకీయాలు చేయాలని, వ్యక్తిగత విమర్శలు కొనసాగితే ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తమ్మినేని నవీన్, ఖమ్మం రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట వీరభద్రం,ఎదులాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాణోత్ కిషోర్ నాయక్, బాణోత్ పాపానాయక్,మున్సిపల్ కౌన్సిలర్లు బాణోత్ దివ్య, కడవ నవీన్,తెలికామ్ అడ్వైజర్ కమిటీ మెంబర్ రంజిత్ నాయక్, కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, ముత్యం కృష్ణారావు, గునిగంటి సురేష్, రాజేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల ప్రధాన అధికారి సమీక్ష

### హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్




**ఖమ్మం కార్పొరేషన్, జూన్ -29(జనంసాక్షి)**
ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పై. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి హాజరయ్యారు.
ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ, నిర్ణీత గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. జిల్లాల వారీగా ఇప్పటివరకు పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ వివరాలు సమీక్షించారు. బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందివ్వాలని ఆదేశించారు . బీఎల్ఓ లు మాత్రమే ఫారాలు పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. బీఎల్ఓ లు తప్పనిసరిగా టీ షర్ట్, క్యాప్, బ్యాగ్, ఐడీ కార్డులు ధరించాలని తెలిపారు.ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై సందేహాలు నివృత్తి చేయడానికి 'హెల్ప్ డెస్క్' లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ యాప్ వినియోగించేందుకు అధికారం కేవలం బీఎల్ఓ లకు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. ఓటర్ల నుంచి తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాలు తిరిగి తీసుకోవాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగం డిటి అన్సారీ, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైతే నీళ్లు కొనుక్కొచ్చి పోస్తా
## ఆ ప్లాంట్‌తో మాకు సంబంధం లేదు!

○మాడుగులపల్లి ఎంఈఓ బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు

○బడి పిల్లలు, గ్రామస్థులకు ఉపయోగపడే వాటర్ ప్లాంట్ మూలన ప్రశ్నించినందుకు విలేకరులపై బెదిరింపులు, రుబాబు

**మాడుగులపల్లి జూన్ 29 (జనంసాక్షి ):**
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్, ప్రాథమిక పాఠశాల ఆవరణలో అటు పాఠశాల విద్యార్థులకు, ఇటు గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వ నిధులతో నిర్మించిన వాటర్ ప్లాంట్ అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నిలిచింది పనులు పూర్తయి నెలలు గడుస్తున్నా దీనిని ప్రారంభించకపోవడంపై పత్రికల్లో వార్త రాగా మండల విద్యాశాఖ అధికారి ( ఎంఈఓ) బాధ్యతాయుతంగా స్పందించాల్సింది పోయి, విలేకరులపైనే బెదిరింపులకు దిగడం గమనార్హం

**బాధ్యత మరిచి అహంకారపు మాటలు**
పాఠశాల ఆవరణలోనే వాటర్ ప్లాంట్ ఉండి, చదువుకుంటున్న విద్యార్థులు, గ్రామస్థులు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న వాస్తవాన్ని ప్రశ్నించినందుకు సదరు ఎంఈఓ విలేకరికి ఫోన్ చేసి బెదిరించే ప్రయత్నం చేశారు మా స్కూల్లో చదువుతున్న పిల్లలకు అవసరమైతే నేనే నీళ్లు కొనుక్కొచ్చి పోస్తాను కానీ, ఆ వాటర్ ప్లాంట్‌కు మా స్కూలుకు, మాకు ఎలాంటి సంబంధం లేదు నా ఆవరణలో ఉన్నంత మాత్రాన అది నా బాధ్యత ఎందుకవుతుంది? అంటూ అత్యంత బాధ్యతారహితంగా తేల్చి చెప్పడం గమనార్హం

**మండిపడుతున్న స్థానికులు, జర్నలిస్టులు**
మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో, ప్రజాధనంతో నిర్మించిన ప్లాంట్‌తో తనకు సంబంధం లేదనడం ఎంఈఓ అహంకారానికి, విధి నిర్వహణలోని అలసత్వానికి అద్దం పడుతోందని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన స్థానంలో ఉండి, వార్త రాసిన విలేకరులను బెదిరించడం ప్రజాస్వామ్యానికే విఘాతమని జర్నలిస్టు సంఘాలు మండిపడుతున్నాయి

**జిల్లా అధికారు స్పందించాలి**
అటు గ్రామ ప్రజలకు, ఇటు పాఠశాల




విద్యార్థులకు ఎంతో మేలు చేకూర్చే ఈ వాటర్ ప్లాంట్‌ను ఇప్పటికైనా అందుబాటులోకి తెచ్చేలా నల్గొండ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి ( డి ఈ ఓ ) తక్షణమే జోక్యం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు విద్యార్థుల దాహార్తిని పట్టించుకోకుండా, బాధ్యతారహితంగా మాట్లాడుతూ విలేకరులను బెదిరించిన మాడుగులపల్లి ఎంఈఓపై తగిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## సుభాష్‌నగర్ కాలనీలో పారిశుధ్య పనులు వేగవంతం



**భద్రాచలం జూన్ 29 (జనంసాక్షి)**
రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ 7వ వార్డు సుభాష్ నగర్ కాలనీలో బీఆర్ఎస్ వార్డు సభ్యులు కాపుల గోపి ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య పనులు సోమవారం వేగవంతంగా నిర్వహించారు. కాలనీలో కరకట్ట ప్రక్కన ఉన్న ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యగా కచ్చా డ్రైన్లలో పేరుకుపోయిన పూడికను ప్రొక్లైన్ యంత్రంతో తొలగించి పూర్తిస్థాయిలో శుభ్రం చేయించారు. కాపుర గోపి మాట్లాడుతూ, గోదావరి ఉగ్రరూపం దాల్చిన వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, ముందస్తు చర్యల్లో భాగంగానే శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా గోదావరి నది ఉగ్రరూపం దాల్చినప్పుడు లోతట్టు ప్రాంతంలోని నీళ్లు జలమయం అవ్వకుండా చర్యలు తీసుకున్నారు.

## మోత్కూర్ శ్రీచైతన్య స్కూల్‌లో పుస్తకాల దందా..?





2లో

## రోటరీ క్లబ్ సహకారంతో ఓపెన్ జిమ్ ఏర్పాటు ప్రారంభించిన తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



**నూతనకల్..జూన్ 29 (జనంసాక్షి)**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ వారి ఆధ్వర్యంలో రూ 2 లక్షలు వెచ్చించి పాఠశాలకు అందించిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు చేస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. విద్యార్థులలో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు దేహ దారుఢ్యానికి ఓపెన్ జిమ్ ఉపయోగపడుతుందని విద్యార్థులు ఇట్టి జిమ్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు చురుకంటి శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ తాను విద్యనభ్యసించిన పాఠశాల గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని ఎస్సై నాగరాజు కోరగా వెంటనే స్పందించి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు రాములు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, బిజిఆర్ విపి విసిరెడ్డి బాలకోటిరెడ్డి,రోటరీ క్లబ్ అధ్యక్షుడు పంగులూరి కళ్యాణ్ లక్ష్మి, చురుకంటి సుమతి చక్రవర్తి రెడ్డి,ఎస్సై ఆర్ నాగరాజు, ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, యాస ముత్తారెడ్డి కాప రవి బూరెడ్డి సంజీవరెడ్డి కొమిరెల్లి విటల్ రెడ్డి చురుకంటి చంద్రారెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటాలి

- పి.ఎ.సి.ఎస్ సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం
- సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి,పి.ఎ.సి.ఎస్ సీఈఓ మద్దిమడుగు ప్రభాకర్



**పి.ఏ.పల్లి,జూన్ 29(జనంసాక్షి ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు పి.ఏ.పల్లి పి.ఎ.సి.ఎస్ సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడు తనవంతుగా మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణ చర్యలను కూడా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో మద్దిమడుగు ప్రభాకర్, డైరెక్టర్ సిరసువాడ శీను,వార్డ్ మెంబర్ గున్నెబోయిన శీలత నాగేష్, సిబ్బంది మహేష్. పంకేష్, కొండల్, ఉదయ్, శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు.

## వానాకాలం రైతు భరోసాకై దరఖాస్తులు చేసుకోవాలి..
### ఏవో అమరేందర్ గౌడ్

**కనగల్లు జూన్ 29 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకంలో భాగంగా వానాకాలం పంటకు పెట్టుబడి సహాయం కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి అమరేందర్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఏవో అమరేందర్ గౌడ్ రైతు భరోసా కై వివరాలను వెల్లడిస్తూ 15.6.2026 వరకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన వారితోపాటు అనివార్య కారణాల ద్వారా పాసుబుక్కులు అందని రైతులు తాసిల్దార్ డిజిటల్ సంతకముతో కూడిన 1బి పత్రంతో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. దరఖాస్తు ఫారం వెంట పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, రన్నింగ్ లో ఉన్న బ్యాంకు ఎకౌంటు జిరాక్స్ ప్రతులను జత చేసి క్లస్టర్ల ఏ ఈ ఓ లకు అందజేయాలని సూచించారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని 311 మంది పాత రైతులు అలాగే కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన 229 రైతులు వచ్చేనెల (జూలై 5) ఐదు వరకు దరఖాస్తు చేసుకొని పంట సహాయం పొందాలని తెలియజేశారు.



## చేనేత సహకార సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదల
### జూలై 10న పోలింగ్, ఓట్ల లెక్కింపు

**రామన్నపేట, జూన్ 29 (జనంసాక్షి):**
చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర సహకార సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు రామన్నపేట మండల కేంద్రంలో కాటన్ చేనేత సహకార సంఘంలో సోమవారం ఎన్నికల అధికారి కే సురేష్ షెడ్యూల్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం అధ్యక్షులు జెల్ల వెంకటేష్ కు ధ్రువీకరించిన ఓటర్ జాబితాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై రెండు నుండి నాలుగు వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, జూలై ఐదున నామినేషన్ల పరిశీలన, ఆరున నామినేషన్ల ఉపసంహరణ తుది జాబితా ప్రకటించడంతోపాటు గుర్తుల కేటాయింపు ఉంటుందన్నారు. జూలై 10న పోలింగ్ ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. తుది ప్రకటన తర్వాత మూడు రోజుల్లోపు కార్యవర్గ ఏర్పాటు ఉంటుందన్నారు. మొత్తం తొమ్మిది డైరెక్టర్లలలో ఏడు జనరల్, 2 మహిళలకు ఉంటాయన్నారు. నామినేషన్ ఫీజు 750 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ అభ్యర్థి స్వయంగా ప్రతిపాదితులతో వచ్చి ఎన్నికల అధికారికి ఇవ్వాలని సూచించారు. ఈ షెడ్యూల్ ను తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, గ్రామపంచాయతీ కార్యాలయాలలో కూడా ప్రదర్శనకు పెట్టడం అయిందని, ఓటర్లు ఓటర్ జాబితాను పరిశీలించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంగం ఉపాధ్యక్షులు పెండం వేణు, కార్యదర్శి దొంత నాగరాజు, వనం నరసింహ, పెండెం బాహన ఋషి, గంజి అశోక్, కైరం కొండ నాగభూషణ్, తదితరులు ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ కాలనీలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలి..
### అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు



**దేవరకొండ, జూన్ 29(జనంసాక్షి)**
దేవరకొండ మండలం లోని కొండ భీమనపల్లి గ్రామం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద చిన్నారుల సంక్షేమం, గర్భిణీలు మరియు బాలింతలకు మెరుగైన సేవలు అందించేందుకు తక్షణమే అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు సిడిపిఓ కు వినతి పత్రం అందజేశారు . ప్రస్తుతం సమీప కేంద్రానికి వెళ్లాలంటే 3 కిలోమీటర్లు వెళ్లాల్సి రావడంతో చిన్నారులు, తల్లులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.అంగన్వాడి కేంద్రం లేకపోవడం వల్ల పోషకాహార పంపిణీ, ప్రాథమిక విద్యా కార్యక్రమాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## పెద్ద రావులపల్లిలో విషాద ఘటన..
### తల్లిని హత్య చేసి ఆత్మహత్యకు పాల్పడిన కుమారుడు





**భూదాన్ పోచంపల్లి, జూన్ 29 (జనం సాక్షి):**
మండలంలోని పెద్ద రావులపల్లి గ్రామంలో ఆదివారం విషాద ఘటన చోటుచేసుకుంది. మద్యానికి బానిసైన శ్రీనివాస్ అనే వ్యక్తి తన కన్నతల్లి పోచమ్మను హత్య చేసి, అనంతరం తాను ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం ప్రకారం శ్రీనివాస్ కొంతకాలంగా మద్యానికి బానిసై కుటుంబ సభ్యులతో తరచూ గొడవపడేవాడు. ఈ క్రమంలో తల్లి పోచమ్మతో జరిగిన వాగ్వాదం తీవ్రరూపం దాల్చడంతో ఆమెను హత్య చేసినట్లు తెలిసింది. అనంతరం తాను కూడా ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటనతో పెద్ద రావులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## చిన్నారి ఆశ్రితి రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి

**గుర్రంపోడు, జూన్ 29:(జనంసాక్షి)**
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల పరిధిలోని పాశం వారి గూడెం గ్రామానికి చెందిన ప్రముఖ కుటుంబం, పాశం వేదు ఆశ్రితి రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాదులోని ప్రసిద్ధ ‘తులసి గ్రాండ్’ హోటల్లో అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖుల కోలాహలం మధ్య ఈ వేడుక కన్నులపండువగా సాగింది. ఈ శుభకార్యానికి భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారి ఆశ్రితి రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్నారి ఆశ్రితి రెడ్డి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఒక గ్రామానికి చెందిన కుటుంబం నగరంలో ఇంతటి ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని కొనియాడారుఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక విందు కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## ఐఎంఏ సూర్యాపేట నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సూర్యాపేట నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షులుగా డాక్టర్ రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఆనందరావు, కోశాధికారిగా డాక్టర్ డి.ఉపేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు సభ్యుల సహకారంతో పని చేస్తామని తెలిపారు. పూర్తి కార్యవర్గాన్ని జూలై 1న జరిగే పదవీ స్వీకార కార్యక్రమంలో ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో సీనియర్ వైద్యులు డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ గంట దయాకర్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, పలువురు వైద్యులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.







## ఖమ్మం హనుమకొండ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలి

**తుంగతుర్తి జూన్ 29 (జనంసాక్షి)**

తుంగతుర్తి మండల కేంద్రం నుండి ఖమ్మం, హనుమకొండ ప్రాంతాలకు బస్సులను పునరుద్ధరించాలని తుంగతుర్తి గ్రామ సర్పంచ్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లె పాక సాయిబాబా అన్నారు, గతంలో తుంగతుర్తి నుండి నడిచినటువంటి ఖమ్మం హనుమకొండ బస్సులను పునరుద్ధరించి ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం సూర్యాపేట డిపో మేనేజర్ సునీత ను కలిసి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం నుండి వైద్య సేవల కోసం ఎక్కువగా ఖమ్మం, వరంగల్, హనుమకొండ ప్రాంతాలకు ప్రజలు వెళుతున్నారని అన్నారు, ప్రజల సౌకర్యార్థం దృష్ట్యా బస్సులను పునరుద్ధరించాలని కోరారు.

## చేనేత సహకార సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**యాదాద్రి, కరస్పాండెంట్ జూన్ 29 (జనంసాక్షి)**

చేనేత మరియు జౌళి శాఖయాదాద్రి భువనగిరి జిల్లా చేనేత సహకార సంఘాలకు మరియు చేనేత కార్మికులకు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ ఆధ్వర్యంలో సహకార సంఘాలకు ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో (37) చేనేత/ సిల్క్ సహకార సంఘాలు మరియు (4) మరమగ్గ సహకార సంఘాలకు , మొత్తంగా (41) చేనేత మరియు మరమగ్గ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర ఎన్నికల అథారిటీ యాదాద్రి జిల్లా, మేడ్చల్ మల్కాజిగిరి మరియు రంగారెడ్డి జిల్లా సహకార శాఖలలో, వివిధ హోదాలలో పనిచేసే అధికారులను ఎన్నికల అధికారులుగా నియమించడం జరిగిందని అన్నారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలషెడ్యూల్ ప్రకారం ఈనెల 29న సంబంధిత చేనేత సహకార సంఘాలలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రదర్శించబడుతుందని జులై 2 నుండి 4 వరకు సభ్యుల నుండి నామినేషన్ల స్వీకరణ, 5న నామినేషన్ల పరిశీలన, 6న నామినేషన్ల ఉపసంహరణ,10న పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని అదే రోజు ఫలితాలు ప్రకటించబడతాయని తెలిపారు. అనంతరం సంబంధిత చేనేత సహకార సంఘాల మేనేజింగ్ కమిటీలు ఎన్నిక చేయబడతాయని అన్నారు. చేనేత మరియు మరమగ్గ సహకార ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలు ఎన్నికల నోటిఫికేషన్ నందు పొందుపరచడం జరిగిందని ఇట్టి నోటిఫికేషన్ ను సంబంధిత ఎన్నికల అధికారులు ఆయా సహకార సంఘాల నోటీసు బోర్డుపై మరియు సంబంధిత సంఘ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని,కావున చేనేత మరియు మరమగ్గ సహకార సంఘాల బాధ్యులు ఎన్నికల అధికారులకు సహకరించి మీ సంఘాలకు జరిగే ఎన్నికలను సజావుగా జరిగే విధంగా సహకరించాలని కోరారు.

## నీరు అమూల్యమైన సంపద - సంరక్షించడం అందరీ బాధ్యత : రమాదేవి

నాంపల్లి,జూన్ 29 (జనం సాక్షి)

నీరు అమూల్యమైన సంపదని రక్షించడం అందరి బాధ్యత అని ముష్టిపల్లి హైస్కూల్ హెడ్మాస్టర్ రమాదేవి అన్నారు. సోమవారం నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి హైస్కూల్లో జల్ సంచాయి – జన్ భాగిదారి పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించగా నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్డిఏ శాఖ ఆధ్వర్యంలో భూమి, నీరు, చెట్లను రక్షించే కార్యక్రమం లో విద్యార్థులను భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు నీటిని పొదుపు చేయడం, చెట్లను రక్షించడం తదనుగుణంగా తీసుకునే చర్యల గురించి డిఆర్డిఏ తరఫున దేవరకొండ టెక్నికల్ అసిస్టెంట్ రవీందర్రావు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృపాచారి, రాజేశ్వరి, వీరయ్య దామోదరాచారి, విష్ణు నారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం :పేదలకు మరిన్ని సేవలు అందించాలి

**○ఘనంగా లయన్స్ కంటి ఆసుపత్రి నూతన భవన పూజ కార్యక్రమం**

**○రాచర్ల లక్ష్మీ కాంతారావు మెమోరియల్ లయన్స్ విజన్ ఐ కేర్ ప్రారంభం**



**సూర్యాపేట(జనంసాక్షి):**

నిరుపేదలకు సహాయాన్ని అందించేందుకు లయన్స్ క్లబ్ ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహించాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మదన్ మోహన్ రేపాల అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి ఆవరణలో రూ. 75లక్షలతో నిర్మించిన నూతన భవన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాచర్ల లక్ష్మీకాంతారావు మెమోరియల్ లయన్స్ విజన్ ఐ కేర్ సెంటర్ ను కూడా ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యమని అన్నారు. వివిధ లయన్స్ క్లబ్బుల ద్వారా పేదల కొరకు మాన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే లయన్స్ క్లబ్ లకు మరింతగా మంచి గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. అత్యాధునిక సదుపాయాలతో నూతన భవనాన్ని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి ద్వారా రికార్డు స్థాయిలో ఓపీలు చూడటం, సర్జరీలు చేయడం గర్వకారణమని ప్రశంసించారు. 2025–26 సంవత్సరంలో 37518 ఓపీలు, 2384 మందికి కంటి ఆపరేషన్ నిర్వహించటం పట్ల అభినందించారు. మరిన్ని వైద్య సదుపాయాలను కల్పించేందుకు సహకరిస్తామని తెలిపారు. అనంతరం ఈ వేడుకలకు హాజరైన అతిథులను ఘనంగా సన్మానించారు.నామవరం గ్రామం నుంచి వచ్చిన 30 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ దోసపాటి గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వుప్పల రాజేంద్రప్రసాద్, డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మీలా మహదేవ్, సెక్రటరీ రాచర్ల కమలాకర్, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ 2 గుడిపూడి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్,కొండా సంతోష్, ట్రస్ట్ బోర్డు సభ్యులు బండారు రాజా, మొరిశెట్టి లక్షాది, కక్కిరేణి చంద్రశేఖర్,చల్లా లక్ష్మీకాంత్, ఈగ దయాకర్, పోలేబోయిన నరసయ్య యాదవ్, యాద కిరణ్,రాచకొండ శ్రీనివాస్, యామా ప్రభాకర్, డాక్టర్ శ్రీవాణి,డాక్టర్ నితీష్, మేనేజర్ మల్లిఖార్జున్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ శ్రీచైతన్య స్కూల్‌లో పుస్తకాల దందా..?

**మోత్కూరు జూన్ 29 (జనం సాక్షి)**

మోత్కూర్‌లోని శ్రీచైతన్య స్కూల్‌కు సంబంధించిన పుస్తకాల విక్రయాల వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పాఠశాలకు చెందిన పుస్తకాలను అదే గల్లీలో ఉన్న ఓ ప్రైవేట్ స్టోర్‌లో విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు మోత్కూర్ ఎంఈఓ సత్యనారాయణ ఆ స్టోర్‌ను తనిఖీ చేసినట్లు తెలిసింది. తనిఖీ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్‌కు ఫోన్ చేసి, "ఈ స్టోర్ ఎవరిది?" అని ఎంఈఓ ప్రశ్నించగా, "ఆ స్టోర్ మాదే" అని సమాధానం వచ్చినట్లు సమాచారం. అయితే అనంతరం పాఠశాల యాజమాన్యం నుంచి ఫోన్ రావడంతో ఎంఈఓ అక్కడి నుంచి వెళ్లిపోయారని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై వివరణ కోసం విలేకర్లు ఎంఈఓను సంప్రదించగా, "ఏం రాసుకుంటారో రాసుకోండి" అనే విధంగా స్పందించినట్లు సమాచారం. దీంతో ఈ వ్యవహారంపై మరిన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇదిలా ఉండగా, తనిఖీల అనంతరం ఆ పుస్తకాల స్టోర్‌ను అక్కడి నుంచి తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మరోవైపు పుస్తకాల కోసం స్కూల్‌ను సంప్రదిస్తున్న తల్లిదండ్రులకు "ప్రస్తుతం పుస్తకాలు లేవు, మరో రెండు రోజులు సమయం పడుతుంది" అని యాజమాన్యం సమాధానం ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## వినూత్న ఆవిష్కరణలకు అధ్యాపకులే మార్గదర్శకులు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 29(జనం సాక్షి ):**

దేశంలోని వివిధ సమస్యల పరిష్కారానికి విద్యార్థులను ప్రోత్సహించి, వారికి సరైన మార్గదర్శనం చేయడంలో అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలని ఐఐటీ బాంబే ప్రొఫెసర్ డాక్టర్ రవి పూవయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం "డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్" పేరుతో మూడు రోజుల ఫ్యాకల్టీ వర్క్‌షాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి పూవయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమస్యలను అధ్యయనం చేసి, వాటికి వినూత్న పరిష్కారాలను కనుగొనే దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. భారతీయ సంస్కృతిని లోతుగా అర్థం చేసుకుంటే ఎన్నో సరికొత్త పరిష్కారాలు లభిస్తాయని జెల్లో ల్యాబ్స్ ఫౌండర్ డాక్టర్ అజంతా సేన్ పేర్కొన్నారు. ప్రజల నిజమైన అవసరాలను గుర్తించడమే డిజైన్ థింకింగ్ లక్ష్యమని విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్ డాక్టర్ పూనమ్ మాలకొండయ్య అన్నారు. వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఇటువంటి వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.






## ఓట్లు, తిట్లు తప్ప అభివృద్ధి చేసింది శూన్యం.. మాజీ ఎంపీపీ కరీం పాషా

**కనగల్లు, జూన్ 29 (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీ ఆర్, జగదీష్ రెడ్డిలను తిట్టడం, ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తానని దేవుళ్లపై ఓట్లు వేయడం తప్పితే రాష్ట్రంలో అభివృద్ధి జాడే కనిపించడం లేదని మాజీ ఎంపీపీ కరీం పాషా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం రోజు కనగల్ లో హ్యా మ్ పైలాన్ ప్రాజెక్టు కింద రోడ్ల నిర్మాణానికి అత్యధిక నిధులు తెచ్చానని ఆర్భాటం చేసి సీఎం రేవంత్ రెడ్డి చే ఆవిష్కరణ చేయించిన ఇంతవరకు ఆ ప్రాజెక్టుకు పరిపాలన అనుమతులు ఎలాంటివి లేవని ఇదంతా ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్న రైతులను ప్రజలను దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడుతున్న ఒక డ్రామా అని గుర్తు చేశారు. నల్లగొండ పట్టణ కేంద్రంలో మరియు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులే కనబడుతున్నాయి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఒక్క పని జాడే కనపడతలేదని పేర్కొన్నారు. దళిత బందును ఎత్తివేసి దళితులకు తీరని అన్యాయం చేశారని, ఎకరం రెండు ఎకరాలకు రైతు భరోసా వేసి చివరికి రైతులకు ఎగనామం పెట్టాడని, ముఖ్యమంత్రి తో పాటు సహచర మంత్రులు సభలు, యాత్రల పేరుతో హెలికాప్టర్లను ఉపయోగించుకొని రాష్ట్ర ఖజానాను లూటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో కనగల్ పిఏసిఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుల అయితగోని యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కడారి కృష్ణయ్య, సింగం కోటేష్, మాజీ ఎంపీటీసీలు పాలకూరి సైదులు, ఎర్రమాద వెంకట్ రెడ్డి, బుర్రి శ్రీమన్ కుమార్, దోమల పెల్లి యాదగిరి, శిరసాల కిషన్ తదితరులున్నారు.

## నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతల మండల అధ్యక్షులు సహదేవ్

**వలిగొండ, జూన్ 29 (జనం సాక్షి )**



భువనగిరి చిట్యాల నాలుగు లైన్ల రోడ్డుకు 239.75 కోట్లు నిధులను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.ప్రయాణికులకు ఇబ్బందులు తప్పుతాయని సహదేవ్ అన్నారు.

### మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో

## సీఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద మహాసభ రద్దు



**కామేపల్లి,జూన్ 29 (జనంసాక్షి):**
కామేపల్లి మండలం పరిధిలోని కొత్త లింగాల క్రాస్ రోడ్ లో ఉన్న ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ యందు జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల నాయకుల అభిమానుల మహిళ అనుబంధ సంఘాల సమావేశంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై పాల్గొనేందుకు వచ్చిన ముఖ్య నాయకులు డిసిసిబి డైరెక్టర్ మండల మాజీ జడ్పిటిసి సభ్యులు మేకల మల్లిబాబు యాదవ్.కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పత్తే మహమ్మద్ ఈ సందర్భంగా విలేకర్లసమావేశంలో మాట్లాడుతూభారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలోమంగళవారం నిర్వహించాల్సిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద మహా భారీ సభను రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ మంత్రులు సమావేశమై రద్దు చేయడం జరిగింది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.అయితే రైతులకు ప్రకటించిన కార్యక్రమంలో ఎలాంటి మార్పు లేకుండా,రైతు భరోసా నిధుల విడుదలను హైదరాబబాద్ లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు హైదరాబాదు శిల్పకళా వేదికలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి,అక్కడి నుంచే ముఖ్యమంత్రి రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నారు. అని వారు తెలిపారు .భారీ వర్షాలు,ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మధిర సభను వాయిదా వేసిన ప్రభుత్వం, రైతులకు నిధుల పంపిణీ ప్రక్రియ మాత్రం యథావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేసింది.దీంతో రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన రైతుల ఖాతాల్లో రైతుభరోసా సాయం జమ కానున్నది. ముఖ్యమంత్రి సభ ఎప్పుడు నిర్వహించిన కామేపల్లి మండలం నుంచి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కార్యకర్తలను చైతన్యం చేస్తూ వారు కోరారు.రేపు సాయంత్రం నాలుగు గంటల నుండి రైతు వేదికల దగ్గర జరిగే వీడియో కాన్ఫరెన్స్ లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీజిల్లా నాయకులు తోటకూర శివయ్య. కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గ్రబు నాయక్.కొత్త లింగాల సర్పంచ్ ఇట్టా శీను.కొమ్మినేపల్లి సర్పంచ్ అనురాధ ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు.
రేగాళ్ల శ్రీరాములు. బిసి సెల్ అధ్యక్షుడు చల్ల మల్లయ్య. ఎడ్లపల్లి బాబు.అజ్మీర రాందాస్.కమటం వెంకటేశ్వర్లు. పుచ్చకాయ అప్పారావు పండగ కోటి.కాట్రాల వీరబాబు.శీలం పుల్లయ్య.మాలోతు ప్రేమ్ కుమార్.బొడ్డు లక్ష్మీనారాయణ పాటిబండ్ల ప్రసాద్. నాగరాజు.బాలు.రాయల భాస్కర్. పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు వార్డ్ నెంబర్లు .ప్రజా ప్రతినిధులు.పార్టీ పెద్దలు కార్యకర్తలు అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సర్ కార్యక్రమంపై అవగాహన

**కల్లూరుజూన్ 29(జనంసాక్షి)**
కల్లూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల రైతు వేదికలో 'సర్' కార్యక్రమం పై అవగాహన సదస్సు సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, ముఖ్యంగా మ్యాపింగ్ ఫార్మ్ విషయంలో బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించి, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున బి ఎల్ ఏ లు పాటించాల్సిన విధానాలు, బాధ్యతలపై ఆమె వివరంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ , మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్ , వైస్ చైర్మన్ కోటేశ్వరి , సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, కల్లూరు పట్టణ అధ్యక్షులు ఉస్మాన్, కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, బూతు లెవల్ ఏజెంట్ లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రజా ప్రతినిధులు సహకరించాలి:డిఇఓ బిక్షపతి

**యాదాద్రి, కరస్పాండెంట్ జోన్ 29 (జనంసాక్షి)**
ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. గతంలో మూతపడిన భువనగిరి మండలం లోని బాలంపల్లి ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించి మాట్లాడుతూ సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందువలన అందరు తమ పిల్లలను పంపించాలని ఆయన కోరారు. ప్రారంభించిన పాఠశాలకు పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం మొదలైన అన్ని సదుపాయాలను, ఉపాధ్యాయులను వెంటనే సర్దుబాటు చేయాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. పాఠశాల తిరిగి ప్రారంభం కావడానికి పూనుకున్న గ్రామ సర్పంచ్ శ్రీరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదనీ, ప్రైవేటు పాఠశాలలకు పంపించే తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి పెసరు లింగారెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణ, మండల విద్యాధికారి ఆర్.రంగరాజన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్.అండాలు, ఉప సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు, సి.ఆర్పీ.అన్నపూర్ణ, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు జేష్టాభిషేకం

**భద్రాచలం జూన్ 29 (జనంసాక్షి)**
భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో సోమవారం జేష్ట పౌర్ణమి సందర్భంగా రామాలయంలో జేష్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం తీర్థ జలాలను తెచ్చి హోమశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సోమవారం ఉదయం నిత్యకల్యాణ మండప వేదిక వద్ద స్వామి వారికి స్నపన తిరుమంజనం జరిపారు. ముందుగా స్వామి వారిని అందంగా అలంకరించి బేడా మండపం వద్దకు తీసుకొచ్చారు. అనంతరం అక్కడ పేర్చిన 81 కలశాలలో ఉన్న జలాలతో అభిషేకం జరిపారు. అలాగే వివిధ నదీ జలాలు, పంచామృతాలు, పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించారు. వేద పండితుల వేదమంత్రాలు నడుమ అర్చకులు స్వామివారికి అభిషేకం చేస్తూ ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ప్రధాన కుటుంబంలోని జలాన్ని ప్రధాన ఆలయంలోని మూలమూర్తుల వద్దకు తీసుకువెళ్లి అక్కడ నుంచి మంగళ వాయిద్యాల నడుమ బేడా మండపం వద్దకు తీసుకువచ్చిన అర్చకులు సహస్రదారులతో జలాన్ని స్వామివారికి అభిషేకించారు. భద్రాద్రి ఆలయంలో ప్రతి పౌర్ణమి రోజు స్వామివారికి విశేషంగా అభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. అభిషేకంలో పాల్గొన్న అభిషేక జ లాన్ని జల్లుకున్న సకల శుభాలు కలుగుతాయ ని తెలుపుతున్నారు.

## ప్రశ్నలకు జవాబు చెప్పలేక వ్యక్తిగత విమర్శలు

### రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం: ఆర్మీ రవి



**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**
ప్రజల సమస్యలపై మాట్లాడుతున్న తాత మధుపై వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని ఆర్మీ రవి విమర్శించారు. ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన నాయకులు వ్యక్తిగత దాడులకు దిగడం బలహీనతను సూచిస్తోందన్నారు. రైతుల కష్టాలు, నిరుద్యోగుల ఆవేదనలు, గ్రామాల సమస్యలు, పెండింగ్ హామీలపై చర్చించాల్సిన సమయంలో పోస్టర్లు, ట్రోలింగ్‌లతో కాలం గడపడం సరికాదన్నారు. ప్రజలు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాలని, ప్రశ్నించిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఈ రోజు తాత మధును టార్గెట్ చేస్తే, రేపు ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ ఇదే విధంగా లక్ష్యంగా చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పదవులు శాశ్వతం కావని, ప్రజల తీర్పే అంతిమమని పేర్కొన్నారు.వ్యక్తిగత విమర్శలను వెంటనే నిలిపివేసి, వ్యక్తులపై కాకుండా ప్రజల సమస్యలపై చర్చ జరపాలని ఆర్మీ రవి డిమాండ్ చేశారు.

## నిర్ణీత సమయంలో ఇల్లు పూర్తి చేయాలి :ఎంపీడీవో



**వలిగొండ, జూన్ 29 (జనంసాక్షి)**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలని ఎంపీడీవో జలంధర్ రెడ్డి లబ్ధిదారులను ఆదేశించారు. మండలంలోని బుడగ జంగాల కాలనీలో పర్యటించి, ప్రస్తుతం ఉన్న పూరి గుడిసెలను పరిశీలించారు. నిర్మాణంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు ప్రతివారం గృహ నిర్మాణాల పురోగతిని క్షుణ్ణంగా పరీక్షించి వారానికి ఒకసారి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ప్రేమలత, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లు కిరణ్, అశోక్, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాలల మహా ర్యాలీని విజయవంతం చేయండి

### తుమ్మల కిరణ్ కుమార్ పిలుపు

**బూర్గంపహాడ్ జూన్ 29 (జనంసాక్షి)**
మాలల మహారాలిని విజయవంతం చేయాలని మాల మహానాడు పిలుపునిచ్చింది. బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో మాలమహానాడు ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం లో జిల్లా నాయకులు పాల్గొని వచ్చే నెలలో జరగబోయే మాల మహానాడు కార్యక్రమంనికి సంబంధించిన సలహాలు, సూచనలు చేశారు. ఈ క్రమంలో మాల మహానాడు పోస్టర్లు విడుదల చేశారు. మాల మహానాడు నియోజక వర్గ అధ్యక్షుడు తుమ్మల కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఉరిమే ఉప్పెనగా.. ఎగసే నిప్పులుగా మాల బలం చాటుదాం – మాల గళం విప్పుదాం మాలలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా నినదిద్దాం,మాలల ఉనికిని ఘనంగా చాటడానికి మాలలు అదరూ ఒక్కటై కదలిరావాలని అన్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ ల ద్వారా మన ర్యాలీని విస్తృతంగా ప్రచారం



చేయాలని తెలిపారు. జూలై 12న ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ ర్యాలీకి వేలాదిగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఇంచార్జి దామాల.సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్, కార్యదర్శి బుయ్యని వీరబాబు, వరద సాయి కుమార్, కొట్టే అనిల్, బర్ల రామక్రిష్ణ, కొట్టే రాజు, బిల్లా చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

# సర్ ఎన్యుమరేషన్ ఫారాలను బిఎల్ఓలు పూర్తి చేయాలి

## ఎన్నికల ఇన్చార్జికి సిపిఎం వినతి పత్రం



**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 29 (జనంసాక్షి)**
సోమవారం సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల ఇన్చార్జి కొండల్ రావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ 25వ తారీకు నుండి మొదలైన సర్ ప్రక్రియ సక్రమంగా అమలు కావడం లేదు అని తెలిపారు. బిఎల్ఓ లు ఇంటింటికి తిరిగి ఏ న్యుమరేషన్ ఫారాలు అందించడంలో లోపం జరుగుతుంది అని , ఒక సెంటర్లో కూర్చొని ఫారాలు పంచుతాఉన్నారు అని తెలిపారు. అలా కాకుండా బిఎల్వోలు ప్రతి ఇంటి ఇంటికి తిరిగి ఫారాలు పంచాలి అని , అంతే కాకుండా ఫారాలను బి ఎల్ వోలే పూర్తి చేయాలని, ఓటర్లు కొంతమంది చదువు లేని వాళ్ళు చాలామంది ఉన్నారు అని , ఫారాలు నింపడానికి చదువు వచ్చిన వాళ్ళే కొద్దిగా ఇబ్బందులు పడుతున్నారు అన తెలిపారు. కావున బిఎల్వోలు ప్రతి ఇంటికి తిరిగి ఫారాలు పూర్తి చేయాలి అని కోరారు. అంతేకాకుండా 2002లో ఓటర్ లిస్టులో పేర్లు చూసి ఓటర్ కార్డు నెంబరు సీరియల్ నెంబరు బూతు నెంబరు వేయాలి అంటే ప్రజలకు తెలియడం లేదు లేనిపక్షంలో ఏమి చేయాలి ఉన్నపక్షంలో ఎలా పూర్తి చేయాలి. ఏ డాక్యుమెంట్లు పెట్టాలి అనేది బిఎల్వోలు వివరంగా ఓటర్లకు చెప్పాలని డిమాండ్ చేశారు. అలా చెప్పకపోతే చాలామంది ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉంది కావున బి ఎల్ ఓ లు ప్రజలకు పూర్తిగా సహకరించాలని ఒక్క ఓటు కూడా పోకుండా అర్హులందరికీ ఓటు హక్కు ఉండేటట్లు చేయాలని కొత్త ఓటర్లు కూడా చేర్పింపు కార్యక్రమాన్ని చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలందరూ కూడా ఈ సర్ కార్యక్రమంలో భాగస్వాములై బి ఎల్ వో లకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎంఏ జబ్బర్, దొంగల తిరుపతిరావు, ఎస్ నవీన్ రెడ్డి, 35వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, డివిజన్ కమిటీ సభ్యులు షేక్ ఇమామ్, భూక్య ఉపేందర్ నాయక్, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లి కేజీబీవీలో రాష్ట్ర సోషల్ ఆడిట్ తనిఖీలు

### పాఠశాల వసతులు, నిధుల వినియోగంపై క్షుణ్ణ పరిశీలన

### విద్యార్థులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించిన రాష్ట్ర బృందం





**అన్నపురెడ్డిపల్లి, జూన్ 29 (జనంసాక్షి)**
రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్ కార్యక్రమంలో భాగంగా సోమవారం అన్నపురెడ్డిపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని రాష్ట్ర సోషల్ ఆడిట్ బృందం సందర్శించింది. రాష్ట్ర విద్యాశాఖ ప్రతినిధి శ్రీమతి సత్యలలిత ఆధ్వర్యంలో స్థానిక సోషల్ ఆడిట్ సభ్యులు, కమిటీ సభ్యులతో కలిసి పాఠశాలలో సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల భవనాలు, తరగతి గదులు, వంటగది, త్రాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, విద్యార్థినులకు కల్పిస్తున్న వసతులు, ప్రభుత్వ నిధుల వినియోగం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. జూన్ నుంచి ఆగస్టు వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఉన్నత పాఠశాలల్లో ఈ సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కేజీబీవీ ఇన్చార్జి ప్రత్యేక అధికారి ఎప్సిబా తెలిపారు. తనిఖీల అనంతరం సిద్ధం చేసిన నివేదికలను నేరుగా రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు పంపనున్నట్లు మండల విద్యాశాఖాధికారి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంగోతు వెంకటేశ్వరరావు, విశ్రాంత ప్రాంతీయ గురుకుల పాఠశాలల సమన్వయ అధికారి షైక్ బురాన్, ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు, స్థానిక సోషల్ ఆడిట్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

# సూద్ & ఫర్హా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ






ఖమ్మం, (జనంసాక్షి) :
సూద్, ఫర్హా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మం నగరంలోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర హాస్టల్ (బి) లో 9వ, 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మిస్సెస్ ఇండియా 2021 ఫస్ట్ రన్నర్-అప్ ఎం.ఏ. ఫర్హా విద్యార్థులకు స్వయంగా స్కూల్ బ్యాగులను అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యే జీవితాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే అత్యంత శక్తివంతమైన సాధనమని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో విజయం సాధించాలని సూచించారు. అలాగే సినీ నటుడు సోనూ సూద్ స్ఫూర్తితో సూద్ ఓ ఫర్హా ఫౌండేషన్ ద్వారా విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన వివిధ రకాల సహాయ సహకారాలను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు విద్యకు సంబంధించిన ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నా తమ దృష్టికి తీసుకువస్తే, ఫౌండేషన్ తరపున సాధ్యమైనంత మేరకు సహాయం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఫర్హా ఫిట్ ఇండియా అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేషంగా సేవలందిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సినీ నటుడు సోనూ సూద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు స్కూల్ బ్యాగులను అందించి ప్రోత్సహించిన ఎం.ఏ. ఫర్హాకి, సూద్ ఓ ఫర్హా ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ్ కుమార్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కోటపాటి రుక్మారావు, యోగ గురువు పిసివి స్వామి, నాలుగో తరగతి సిబ్బంది శంకర్, తిరుపతిరావు, ఫౌండేషన్ ప్రతినిధులు, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్ట్‌టైం అధ్యాపకుల దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 29 (జనంసాక్షి)**
తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సంఘం ఆధ్వర్యంలోని ఖమ్మం జిల్లా పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు (బాలికలు) కల్లూరు, నెలకొండపల్లి, అడవిమల్లెల, ఎర్రుపాలెం, దానవాయిగూడెం, మధిర, కూసుమంచి, అలాగే టీఎస్‌డబ్ల్యూఆర్ డిగ్రీ కళాశాల (మహిళలు), బాలుర కళాశాల సత్తుపల్లిలో 2026?27 విద్యా సంవత్సరానికి పార్ట్‌టైం బోధనా పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా, పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలికల విద్యాసంస్థల్లో జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో తెలుగు?1, ఇంగ్లీష్?1, ఫిజిక్స్?1, కెమిస్ట్రీ?1, బోటనీ?2, జియాలజీ?1, పీజీటీ బయోసైన్స్?1, టీజీటీ హిందీ?1, డిగ్రీ లెక్చరర్ (స్టాటిస్టిక్స్)?1, పీడీ గ్రేడ్?ఎ?1, పీడీ గ్రేడ్?ఎఎ?1, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్?5 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు బయోడేటా, విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు, అటెస్టేషన్ చేసిన పత్రాలతో ఈ నెల జూన్ 30 నుంచి జూలై 2 వరకు పని దినాల్లో ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్/జేసీ (బాలికలు), టేకులపల్లి (డైట్ కళాశాల సమీపంలో), ఖమ్మంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. జూనియర్ లెక్చరర్, పీజీటీ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులతో పీజీ, బి.ఎడ్., టీజీటీ పోస్టుకు సంబంధిత సబ్జెక్టులో డిగ్రీలో కనీసం 50 శాతం మార్కులతో పాటు బి.ఎడ్. అర్హత, డిగ్రీ లెక్చరర్ పోస్టుకు సంబంధిత సబ్జెక్టులో ఫస్ట్ క్లాస్ పీజీతో పాటు రాఒఇు/హాఇు/ఖష్ట్ర.ఆ. అర్హతలు ఉండాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులకు జూలై 3 (శుక్రవారం) ఉదయం 10.00 గంటలకు టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్/జేసీ (బాలికలు), టేకులపల్లి, ఖమ్మంలో డెమో తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9704550205, 7842556480 నంబర్లలో సంప్రదించాలని జిల్లా కోఆర్డినేటర్ సూచించారు.



## సర్ కార్యక్రమంపై అవగాహన

**కల్లూరుజూన్ 29(జనంసాక్షి)**
కల్లూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గల రైతు వేదికలో 'సర్' కార్యక్రమం పై అవగాహన సదస్సు సోమ వారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని, ముఖ్యంగా మ్యాపింగ్ ఫార్మ్స్ విషయంలో బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించి, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ తరపున బి ఎల్ ఏ లు పాటించాల్సిన విధానాలు, బాధ్యతలపై ఆమె వివరంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ , మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్ , వైస్ చైర్మన్ కోటేశ్వరి , సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహనా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, కల్లూరు పట్టణ అధ్యక్షులు ఉస్మాన్, కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, బూతు లెవల్ ఏజెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ నియోజకవర్గ కమిటీ ఎన్నిక

**జనంసాక్షి, మిర్యాలగూడ :**
మిర్యాలగూడ నియోజకవర్గ ఏఐటీయూసీ కమిటీని ఆదివారం జరిగిన 11 వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బంటు వెంకటేశ్వర్లు. వర్కింగ్ ప్రెసిడెంట్ గోగుల యాదగిరి. అధ్యక్షులుగా జిల్లా యాదగిరి. ఉపాధ్యక్షులు బంటు బాలకృష్ణ. కోశాధికారి బంటు రాజేశ్వరి. సహాయ కార్యదర్శిగా మూడవ రాము . కోశాధికారి కే బిక్షం. తో పాటు 12 మందిని సమితి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ 44 చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను హరించి వేస్తుందన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా. కార్మిక వ్యతిరేక విధానాలపై బలమైన ఉద్యమాలు జరపాలని పిలుపునిచ్చారు. ఐక్యమత్యంగా ఉన్నప్పుడే హక్కులు సాధింపబడతాయన్నారు.

# విద్యార్థులు వందశాతం పాఠశాలకు హాజరయ్యేలా చూడాలి

**●ఉపాధ్యాయుల గైర్హాజరపై వివరణ కోరిన జిల్లా విద్యాధికారి డి. వాసంతి..**

**బూర్గంపహాడ్ జూన్ 29 (జనంసాక్షి) :**
విద్యార్థులు 100 శాతం పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కేజీబీవీని సందర్శనకు వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి డి వాసంతి అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలను సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి డి వాసంతి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును ఫేస్ రికగ్నిషన్ యాప్ ఎఫ్ ఆర్ ఎస్ లో పరిశీలించి, నలుగురు ఉపాధ్యాయులు గైర్హాజరవ్వడం గమనించి మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. కొత్త అడ్మిషన్లు పరిశీలించి అడ్మిషన్లను ను ఇంకా పెంచాలని సూచించారు. వంట సామాగ్రి, సరుకులు, వంటగది టాయిలెట్స్ ను పరిశీలించి, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించి వారి సామర్థ్యలను పరిశీలించి, ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా మొదలగు వాటిని ఉపయోగించుకుంటూ విద్యా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. ఎట్టి పరిస్థిలో ఎవరూ కూడా పాఠశాలకు గైర్హాజరు అవ్వద్దని విద్యార్థులకు సూచించారు. వారం రోజుల్లో మరల పాఠశాలకు తిరిగి వస్తానని, ఈసారి వచ్చేలోగా అందరు విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా హాజరయ్యేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్ సతీష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ఖమ్మం, (జనంసాక్షి):
నిజామాబాద్ జిల్లా భరత్ చంద్ర పాఠశాలలో ఒక ముస్లిం ఉపాధ్యాయుడిపై జరిగిన దాడి అత్యంత ఖండనీయమని పలువురు సామాజిక నాయకులు పేర్కొన్నారు. మత విద్వేషం గానీ, ఇతర కారణాలు గానీ చూపించి ఎవరిపైనైనా దాడి చేయడం సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్య అని అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వ్యక్తులు ఎవరైనా సరే, వారి రాజకీయ లేదా ఇతర అనుబంధాలతో సంబంధం లేకుండా చట్టప్రకారం సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నేరం చేసినట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం మరియు పోలీసులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ మేరకు ఖమ్మం ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయం కోసం ప్రజలు తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త షేక్ అబ్దుల్ రహిమాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భాణోత్ భద్రు నాయక్, ముస్లిం నాయకులు అబ్దుల్ ఆహాద్, మహమూద్, అవేజ్, ముక్తార్, అయ్యుబ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



## విజయ సంకల్ప యాత్రకు బయలుదేరిన తెలంగాణ ఉద్యమకారులు

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 29 (జనం సాక్షి)**
విజయ సంకల్ప యాత్ర 101 కార్ల ర్యాలీ ఆదిలాబాద్ నుండి జోగులాంబ గద్వాల అమ్మ వారి గుడి అలంపూర్ వరకు తలపెట్టిన కార్యక్రమానికి విజయవంతం చేయడానికి మరియు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీల అమలుపరచుటలో భాగంగా కేకే కమిటీని నియమించిన దాని ఆచరణ లో పెట్టిన విషయంకు కృతజ్ఞత తెలుపుటలో 33 జిల్లాల నుండి తరలివస్తున్న ఉద్యమకారులలో భాగంగా ఖమ్మం నుండి 10 కార్లలో పెద్ద ఎత్తున తెలంగాణ ఉద్యమకారులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో బయలుదేరడం జరిగింది . ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుపులేటి నాసరయ్య జండా ఊపి కార్ల ర్యాలీని ప్రారంభించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా కె వి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ ర్యాలీని ప్రారంభించి ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్లు లో కీలకపాత్ర పోషించినటువంటి తెలంగాణ ఉద్యమకారులను గత ప్రభుత్వ విస్మరించిందని ఈ ప్రభుత్వం ఎన్నో పోరాటాల ఫలితంగా సుదీర్ఘకాలం తర్వాత ప్రభుత్వానీ మేనిఫెస్టోలో పెట్టి ఆ విషయము ఆచరణ అమలులోకి తీసుకువచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కేకే ఆధ్వర్యంలో కమిటీని వేసి దాని విజయవంతంగా ముందుకు తీసుకెళుతున్న కమిటీ చైర్మన్గా కే కేశవరావు సభ్యులు కోదండరాం సార్ , తెలంగాణ రాష్ట్రం మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ , శ్రీ అద్దంకి దయాక ర్, రాములు నాయక్ , శోభ నాగిరెడ్డి కు కృతజ్ఞతను తెలుపుటలో భాగంగా జరగబోయేటువంటి సభని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు బచ్చుల పద్మాచారి , మహిళా ఉద్యమకారుల ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్షులు రెడ్డి బోయిన వరలక్ష్మి , సీనియర్ జర్నలిస్ట్ రజనీకాంత్ , మధు గౌడ్ , శ్రీనివాస్ నాయక్ , భరత్ చంద్ర , నరసింహ చారి , షేక్ అబ్బాస్ అలీ , బానోతు రమేష్ , మోతుకూరి వేంకటేశ్వరాచారి , అశోక్ సింగ్ , అల్లిక సంతోష్ యాదవ్ , కమలమ్మ , ధనలక్ష్మి , యాకలక్ష్మి , కామని అనంతలక్ష్మి , వసీం ఖాన్ , ఆసిఫ్ , గాజుల రవి , గాలి రాము గౌడ్ , ఇనుప శ్రీను , ఇనుప సుందరరావు , బాబు నారపొంగు , వెకటికోటి కూటి , ఊరుకూరు అంకాలు , బని యాకోబు , కోసూరి వీరబాబు తదితరులు బయలుదేరారు.



## సర్వే ఫారాలను బీఎల్వోలు పూర్తి చేయాలి

**ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ డిమాండ్**

**ఖమ్మం, (జనంసాక్షి) :**
సర్వే ఫారాలను బీఎల్వోలే పూర్తి చేయాలని ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ కోరారు. సోమవారం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల ఇన్‌చార్జి కొండల్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వై. విక్రమ్ మాట్లాడుతూ, ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమైన సర్వే ప్రక్రియ సరిగా అమలు కావడం లేదన్నారు. బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఫారాలు ఇవ్వాల్సి ఉండగా, కొన్ని చోట్ల ఒకే కేంద్రంలో కూర్చొని ఫారాలు పంచుతున్నారని చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫారాలు ఇవ్వడంతో పాటు వాటిని బీఎల్వోలే నింపాలని కోరారు. చాలామంది ఓటర్లు చదువు లేనివారని, చదువు ఉన్నవారికీ ఫారాలు నింపడం కొంత కష్టంగా ఉందన్నారు. పాత ఓటరు జాబితాలో పేరు చూసి ఓటరు కార్డు నంబర్, సీరియల్ నంబర్, బూత్ నంబర్ నమోదు చేయడం సాధారణ ప్రజలకు సులభం కాదన్నారు. ఏ పత్రాలు జతచేయాలి, ఫారం ఎలా నింపాలి అనే విషయాలను బీఎల్వోలు ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే చాలామంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్క ఓటు కూడా పోకుండా అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని, కొత్త ఓటర్ల నమోదు కూడా చేపట్టాలని కోరారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై బీఎల్వోలకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఏ. జబ్బర్, దొంగల తిరుపతిరావు, ఎస్. నవీన్ రెడ్డి, ఎల్లంపల్లి వెంకట్రావు, షేక్ ఇమామ్, భూక్య ఉపేందర్ నాయక్, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ అలివేలు శ్రీనివాస్

**బీబీనగర్ (జనంసాక్షి):**



మండలంలోని గూడూరు గ్రామపంచాయితీ పరిధిలో గల ఎస్సీ స్మశాన వాటిక దారిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం గ్రామ సర్పంచ్ సర్పంచ్ బింగి అలివేల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, పంచాయతీరాజ్ ఏఈ రాకేష్ కుమార్, పాలకవర్గ సభ్యులు తరుపునూరు అశ్విని, బాలరాజ్ గౌడ్, కసగౌని అరుణ సత్యం గౌడ్, బింగి లావణ్య రమేష్, బింగి సంజయ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం డి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## హై టెన్షన్ విద్యుత్ వైర్ల పడగ నీడలో పచ్చని చెట్లు

**●పెంచుట నరుకుట కొరకే ఇది అక్షరసత్యం**

**●ఈ చెట్ల పచ్చని ఆనందం మూన్నాళ్ళ ముచ్చటే**

**●మోడుబారుతున్న లెక్క లేనన్ని భవిష్యత్తు వృక్షాలు**

**పెనుబల్లి జూన్ 29 (జనంసాక్షి)**
రాష్ట్రీయ, జాతీయ రహదారుల అంచున నాటిన పచ్చని మొక్కలు చూపరులకు నయనానందాన్ని, ఆహ్లాదకరాన్ని పంచుతూ చల్లని నీడను ఇవ్వాల్సిన భవిష్యత్తు వృక్షాల తలలు కొట్టబడి మోడుబారి పోతున్నాయి. రహదారుల వెంట విద్యుత్ హై టెన్షన్ వైర్ల కింద అవాంఛనీయంగా నాటబడిన మొక్కలు వృక్షాలుగా ఎదిగే క్రమంలో నిర్లక్ష్యంగా తలలు కొట్టబడి మోడు భారీ పోతున్నాయి. హరిత హారం పేరుతో ప్రజాధనాన్ని వృధా చేస్తూ మొక్కలు పెంచామా లేదా మొక్కలు నాటామా లేదానాటిన మొక్కలకు భవిష్యత్తు ఉంటుందా లేదా ఇవన్నీ ఆలోచించే వ్యవస్థ ఎక్కడ... వ్యయ ప్రయాసలతో నాటకూడనిచోట మొక్కలు నాటడం ఎందుకు అవి ఎదిగిన తర్వాత నరకడం ఎందుకు. ఇది ఎవరి తప్పిదం.



# రక్తదాతలు.. ప్రాణదాతలు

## హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి

### హాలియా క్లబ్ సేవలు అభినందనీయం

**హాలియా జనంసాక్షి జూన్ 29**



రక్త దాతలు ప్రాణదాతలు అని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు సోమవారం నాడు హాలియాలో రక్తదాన శిబిరంలో పాల్గొని . 100 మందికి పైగా యువకుల స్వచ్ఛంద రక్తదానం చేయడం హర్షినియమని అన్నారు. హాలియా క్లబ్బు మేడారం బ్యాచ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరమే కాకుండా వేసవిలో మజ్జిగ పంపిణీ చేయడం అల్పాహారం త్రాగునీరు అందించడం అభినందనీయం అన్నారుశిబిరంలో 100 మందికి పైగా యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి సేవా భావాన్ని చాటుకున్నారు. రక్తం కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులకు ఈ రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. "రక్తదానం మహాదానం" అని పేర్కొంటూ, ప్రతి ఆరోగ్యవంతుడు తరచూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే ఈ మహత్తర సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ కాంగ్రెస్ నాయకులు కాకునూరు నారాయణ గౌడ్ నల్గొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు చీదళ్ళ ల్లింగయ్య పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాసు ఐదో వార్డు కౌన్సిలర్ సలహాదారు చిట్టిపోలు కరుణాసాగర్ కౌన్సిలర్ సలహాదారు మజహారమైనదిన్ ఏడో వార్డు ఇన్చార్జి చిట్టిపోలు శ్రీనివాసులు అనుముల మండల గౌరవ అధ్యక్షులు వీరమళ్ళ కృష్ణయ్య అధ్యక్షులు అనుముల మండల ఆర్య సంఘం అధ్యక్షులు పోలా సైదులు క్లబ్ సభ్యులు పొట్టుముత్తు వెంకటేశ్వర్లు బచ్చు వెంకన్న ఉదయ్ కుకడపు సంతోషం నాగరాజు మహేష్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## చల్మారెడ్డి గూడెం, పుల్లారెడ్డిగూడెం గ్రామాల్లో

### గంగమ్మ తల్లి జాతరలో మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్



**హాలియా జనంసాక్షి జూన్ 29**

అనుముల మండలం, చల్మారెడ్డి గూడెం/పుల్లారెడ్డి గూడెం (తేదీ): స్థానికుల ఆహ్వానంతో గంగమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీ నోముల భగత్ కు పాల్గొన్నారు, ప్రత్యేక పూజలతో నిర్వహించారు. భగత్ కుమార్ ఆలయంలో గంగమ్మ తల్లికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజల నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలు ఉండాలని పాడి పంటలు బాగా గ్రామ దేవత ని వద్ద భక్తితో ప్రార్థించారు. స్థానికులు , అభిమానులు ఆయనకు హృదయ పూర్వకంగా స్వాగతం తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, చేగొండి కృష్ణ యాదవ్, కూరాకుల రవి యాదవ్, సురభి రాంబాబు, రేఖా శ్రీనివాస్, కాట్నం వెంకన్న, నాగరాజు, బొమ్ము బిక్షం, రేఖా సాగర్, బొమ్ము శ్రీను, జానపాటి భాస్కర్, రావుల అబిలాష్, మనాది శేఖర్, మానాది పురుషోత్తం, కట్టెబోయినా రమేష్ తదితర స్థానిక నాయకులు

## వెంకటేశ్వర స్వామి ఆలయ భూములకు కౌలువేలం పాటలు..

**కనగల్లు, జూన్ 29 (జనం సాక్షి)**



మారేపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములు మండల పరిధిలోని ఎం గౌరారం శివారులో ఉండగా అట్టి భూములకు ప్రతి సంవత్సరం కౌలు వేలం పాటలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా 70 ప్లాట్లుగా విభజించి పాటలు జరుపగా 62 ప్లాట్లకు రైతుల నుంచి 13 లక్షల 62 వేల ఆదాయం ప్రస్తుతం సమకూరినట్లు ఈవో అంబటి నాగిరెడ్డి తెలిపారు. 8 ప్లాట్ల భూములు సాగుకు అనుకూలంగా లేకపోవడంతో పాటలను నిర్వహించడం లేదు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పాట లో రైతులు ఉత్సాహంగా ముందుకు రాకపోవడంతో ఆలయానికి గత సంవత్సరం కంటే 1,40, వేలఆదాయం తగ్గినట్లు ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సర్పంచ్ వడ్డే గోని సరస్వతి లక్ష్మయ్య, ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి, సిబ్బంది జె నాగరాజు, ఎన్ ఆంజనేయులు, సిహెచ్ లింగస్వామి గౌరారం రైతులు పాల్గొన్నారు.

## అండర్ 19 బ్యాడ్మింటన్ పోటీల్లో

# నల్లగొండ వాసికి వెండి పథకం

**జనంసాక్షి, మిర్యాలగూడ:**

బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగిన 12బిష్ట్ర యూనిక్స్ సన్ రైస్ అండర్ 19 స్టేట్ చాంపియన్షిప్ లో నల్లగొండ జిల్లా క్రీడాకారుడు వనమాల శశాంక్ వెండి పతకం సాధించి నేషనల్ కాంపిటేషన్ కి ఎంపిక ఇవ్వడం జరిగింది , వనమాల శశాంక్ ప్రస్తుతం గోపీచంద్ అకాడమిలో శిక్షణ పొందుతున్నాడు, నేషనల్ కి ఎంపిక అయినందుకు వనమాల శశాంక్ కి నల్లగొండ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ అంజయ్య గారు అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ప్రశాంత్ గారు పి నవీన్ కుమార్ గారు జిల్లా కోచ్ రామకృష్ణ గారు శుభాకాంక్షలు తెలిపారు.




## ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**

జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తూ పేద, మధ్య తరగతి తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటు న్నాయని తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యదర్శి రత్నవత్ వంశీ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల నియంత్రణ చట్టం ప్రకారం జిల్లా ఫీజు నియంత్రణ కమిటీ అనుమతి లేకుండా ఫీజులు పెంచకూడదన్నారు. ఎలాంటి అనుమతి తీసుకోకుండానే ఏటా 20 నుండి 30శాతం ఫీజులు పెంచుతున్నారని తెలిపారు. ట్యూషన్ ఫీజు తక్కువ చూపించి వివిధ రకాల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ చైర్మన్గా ఉన్న డీఎఫ్ఆర్సీ ప్రతి 3 నెలలకు ఒకసారి సమావేశమై, ప్రతి స్కూల్ ఫీజును ఆడిట్ చేయాలని, ఆమోదం లేని స్కూళ్ళ గుర్తింపు రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం ఆమోదించిన ఫీజుల వివరాలు బోర్డు పెట్టాలని కోరారు.

ఒకే ఫీజు విధానం అమలు చేయాలన్నారు. స్కూళ్లలో యూనిఫామ్, బుక్స్ అమ్మకాలను



నిషేధించాలన్నారు. ఫీజుల దోపిడీపై ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర కో ఆర్డినేటర్ నాగులగాని హరీష్, ప్రసాద్, వినయ్, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గోన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**

పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు బంటు సందీప్ డిమాండ్ చేశారు. పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలో ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ సకాలంలో విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు చదువుకి దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు .కళాశాలలో కోర్సు పూర్తి చేసుకుని పై తరగతులకు వెళ్ళాలంటే ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు పూర్తి స్థాయిలో సర్టిఫికెట్స్ ఇవ్వనటువంటి పరిస్థితి నెలకొందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగాల్లో భవిష్యత్ తెలంగాణ అంటే విద్యార్థులు,




విద్యావ్యవస్థ అని చెబుతున్నప్పటికీ, ఆచరణలో మాత్రం విద్యారంగాన్ని విస్మరిస్తున్నారని అన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఖమ్మంపాటి ఉదయ్, దున్న చారంజన్, మహేందర్, బానోతు రామ్, వి.చందు, వడ్లమూడి అరవింద్, బాదే అంజి, ఎం.వంశీ తదితరులు పాల్గొన్నారు.